భట్టి విక్రమార్కను కలిసిన డాక్టర్ శివకుమార్‌లాల్

బన్సీలాల్‌పేట్ డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ ఎం. శివ కుమార్‌లాల్ శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మర్యాద పూర్వకంగా కలిశారు. అభయహస్తం ఆరు గ్యారెంటీ పథ కాలను పేద ప్రజలకు అందించడానికి కృషి చేస్తామని ఆయన అన్నారు.

– బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 2

శ్రీరాం వెంకటేశ్‌కు అవార్డు

అవార్డు అందుకుంటున్న ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 2: ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీరాం వెంక టేశ్ ప్రతిష్టాత్మక అవార్డును సాధించారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ సిస్టమ్స్ ఫర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఐఎస్ఎస్ఈ) ప్రతీ ఏటా అందించే ఐఎస్ఎస్ఈ ఫెలో మెంబర్ షిప్ అవార్డ్‌ను ఆడిటివ్ మ్యానుఫాక్చరింగ్ (3డీ ప్రింటింగ్)లో శ్రీరాం అందించిన సేవ లను గుర్తించిన ఐఎస్ఎస్ఈ అవార్డుకు ఎంపిక చేసింది. సైన్స్ అండ్ ఇంజినీరిం గ్‌లో సిస్టమ్స్ ఇంజినీరింగ్ విధానాన్ని ప్రోత్సహించేందుకు ఇంటర్ డిసిప్లినరీ సహ కారం కోసం పనిచేస్తున్న ప్రొఫెషనల్ సంస్థే ఐఎస్ఎస్ఈ. ఆయా రంగాల్లో విశేష కృషి చేస్తున్న వారిని గుర్తించి ప్రతీ ఏటా అవార్డు లను అందజేస్తోంది. కన్యాకుమారిలోని ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో శుక్రవారం నిర్వహించిన ఐఎస్ఎస్ఈ జాతీయ సద స్సులో ఆయన ఈ అవార్డును స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయనను పలు వురు అధికారులు, అధ్యాపకులు, విద్యా ర్థులు అభినందించారు.

సీఎం సహాయ నిధిని ..

సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్ ఫిబ్రవరి 2: అనారోగ్యంతో బాధ పడుతున్న వ్యక్తి చికిత్స నిమిత్త సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా వచ్చిన రూ. 1.5లక్షల మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే తల సాని శ్రీనివాస్‌యాదవ్ బాధితులకు అందిం చారు. రాంగోపాల్‌పేట్ డివిజన్‌కు చెందిన మహేశ్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. చికిత్స నిమిత్తం డబ్బులు లేక పోవడంతో స్థానిక మాజీ కార్పొరేటర్ అరుణ గౌడ్ సహకారంతో ఎమ్మెల్యే తలసాని దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి స్పందించిన తలసాని మహేశ్‌కు చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ 1.5లక్షలు మంజూరు చేయించారు. దీంతో శుక్రవారం మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే నివాసం వద్ద మహే శ్‌కు ఎల్‌వోసీ పత్రాన్ని అందించారు.

మహేశ్‌కు మంజూరు పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

పద్మశ్రీ అవార్డు గ్రహీత సోమ్లాల్ నాయక్‌కు సన్మానం



సోమ్లాల్ నాయక్‌ను సన్మానిస్తున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి దంపతులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 2: లంబాడి జాతిని జాగృత పరిచి, వారిని విద్య, ఆధ్యాత్మికం వైపు మళ్లించేందుకు కేతా వత్ సోమ్లాల్‌నాయక్ చేసిన కృషి ఎంతో గొప్పదని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి కొనియాడారు. సాహి త్యంలో ఇటీవల జానపద కళాకారుడైన సోమ్లాల్ నాయక్‌కు పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా హబ్సిగూడలోని ఆయన నివా సంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డితో కలిసి డిప్యూటీ మేయర్ సన్మానించారు. అనంతరం ఆమె మాట్లా డుతూ సోమ్లాల్ నాయక్‌ను సన్మానించుకో వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఒక తరంలో లంబాడీల ఐక్యత, గుర్తింపు కోసం సేవాలాల్ మహరాజ్ చేసిన నినాదంతో, రాజ్యాంగ స్ఫూర్తితో ఆయన లంబాడీల కోసం చేసిన మేలు ఎంతో ఉందన్నారు. సోమ్లాల్ నాయక్ మాట్లాడుతూ తమ జాతిని ఆధ్యాత్మికం వైపు మళ్లించేందుకు లంబాడీ భాషలో భగవద్గీతను రాశానని చెప్పారు. తన కృషిని భారత ప్రభుత్వం గుర్తించి, పద్మశ్రీ ఇవ్వడం ఎంతో సంతో షంగా ఉందన్నారు. కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంజ య్‌జైన్, లింగానాయక్, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీ సమస్యల పరిష్కారానికి కృషి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కోదండరాం

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 2: తెలంగాణలోని యూనివర్సిటీలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. నిధుల సమస్యతో వర్సిటీలు కొట్టుమిట్టాడు తున్నాయని చెప్పారు. ఫ్యాకల్టీ లేకుండా విద్యావ్యవస్థ పనిచేయదని అన్నారు. తెలం గాణ ఆల్ యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియే షన్ (టీఏయూటీఏ) ఆధ్వర్యంలో 'తెలంగా ణలో ఉన్నత విద్య – యూనివర్సిటీల సమ స్యలు మరియు పరిష్కారాలు' అనే అంశంపై శుక్రవారం సదస్సును నిర్వహించారు. పీజీఆ ర్ఆర్‌సీడీఈ సెమినార్ హాల్‌లో నిర్వహించిన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా కోదండరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ యూనివర్సిటీలకు స్వయం ప్రతిపత్తి లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దానిని పునరుద్ధరించాలని అభిప్రాయప డ్డారు. యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర ఖాళీలను భర్తీ చేయాలని అన్నారు. సర్వీస్ మ్యాటర్స్, నిధుల విషయం లో తాను ముఖ్యమంత్రితో మాట్లాడతానని హామీ ఇచ్చారు. త్వరలో ఉద్యోగాలు భర్తీ చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నదని చెప్పారు. టీఏయూటీఏ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ జి. మల్లేశం మాట్లాడుతూ.. తెలంగాణ యూని వర్సిటీలలో కేవలం 24 శాతం అధ్యాపక పోస్టులు మాత్రమే ఉన్నాయని అన్నారు. మిగిలిన 76 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నా యని చెప్పారు. విద్యార్థి, టీచర్ల నిష్పత్తి యూజీసీ నిబంధనలకు అనుగుణంగా ఉం డాలని ఆయన అభిప్రాయపడ్డారు.

కుమ్మరిగూడలో పబ్లిక్ టాయిలెట్స్ ప్రారంభం



మోండా మార్కెట్ కుమ్మరిగూడలో నూతనంగా నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ కొంతం దీపిక

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 2: మోండా మార్కెట్ కుమ్మరిగూడ లోని వ్యాపార సముదాయాల వద్ద జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన పబ్లిక్ టాయిలెట్స్ కాంప్లెక్స్‌ను శుక్ర వారం స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక ప్రారంభించారు. గతంలో ఈ ప్రాంతంలో మూత్రశాలలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవ డంతో...స్థానిక వ్యాపారులు, బస్తీ వాసులు తమ దృష్టికి తీసుకురావడంతో...వెంటనే జీహె చ్ఎంసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించామని కార్పొరే టర్ దీపిక తెలిపారు. ఈ నూతన పబ్లిక్ టాయి లెట్స్‌ను స్థానిక వ్యాపారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్ కుమార్, సర్వేశ్, రామ కృష్ణ, దయారాం, నర్సింగ్, సురేశ్, మనోస్, రాజు, సత్యం సంతోష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

4న త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డికి సన్మానం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏఏఓయూ ఉపాధ్యక్షుడు శ్యాంమోహన్

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 2: ఇటీవల త్రిపుర గవర్నర్‌గా బాధ్యతలు స్వీక రించిన ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థి నల్లు ఇంద్రసేనారెడ్డిని సన్మానించా లని ఓయూ పూర్వ విద్యార్థుల సంఘం (ఏ ఏఓయూ), ఉస్మానియా ఫౌండేషన్ సంయు క్తంగా నిర్ణయించాయి. ఈ నెల 4వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు పీజీఆర్ఆర్ సీడీఈ ఆడిటోరియంలో సన్మాన కార్యక్ర మాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఓయూ గెస్ట్‌హౌజ్‌లో శుక్రవారం నిర్వహిం చిన సమావేశంలో ఏఏఓయూ ఉపాధ్యక్షుడు శ్యాంమోహన్, ప్రొఫెసర్ రమేశ్‌రెడ్డి, ప్రొఫె సర్ మనోహర్‌రావు, ఉస్మానియా ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ డి. విజయ్‌కుమార్ మాట్లా డుతూ.. మాట్లాడుతూ.. పీజీ పూర్వ విద్యా ర్థుల సంఘం సలహాదారు అయిన ఇంద్రసే నారెడ్డి గవర్నర్‌గా నియమితులవడం ఓయూకే గర్వకారణమని అన్నారు. ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల పట్ల స్పష్ట మైన అవగాహన ఏర్పరుచుకున్నారని చెప్పారు. సన్మాన కార్యక్రమానికి విద్యా ర్థులు, పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

గద్దర్ అవార్డును స్వాగతించిన.. ఉద్యమకారుల వేదిక



సమావేశం అనంతరం నినదిస్తున్న తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 2: తెలంగాణ ప్రభుత్వం సినీ ప్రముఖులు, కళా కారులు, రచయితలకు అందించే నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను ప్రక టించడాన్ని తెలంగాణ విద్యార్థి ఉద్యమకా రుల వేదిక స్వాగతించింది. ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఉస్మా నియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవర ణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వేదిక చైర్మెన్ కంచర్ల బద్రి మాట్లాడుతూ జానపద కళాభాండాగారం గద్దర్ అని కొని యాడారు. తెలంగాణ భాష, యాస, వివిధ కళారూపాలకు ఆయన ప్రతిరూపమని అన్నారు. గద్దర్ పేరుతో తెలంగాణ సాంస్కృ తిక యూనివర్సిటీని స్థాపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేదిక నేతలు కృష్ణలత, నలిగంటి శరత్, మోడెం రవి, హరీ శ్‌గౌడ్, రాధిక, సురేశ్, మహదేవ్, రంజిత్, ప్రమీల, అజయ్, భూలత, భాగ్య, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు

టీపీసీసీ వైస్ చైర్మెన్‌గా ఎన్నికైన రమేశ్‌ను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మర్యాదపూ ర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సత్కరిం చారు. రామలీల తదితరులు పాల్గొన్నారు.

–అడ్డగుట్ట, ఫిబ్రవరి 2

విజేతలకు బహుమతుల పంపిణీ

స్పోర్ట్స్‌మీట్ 2024లో సత్తాచాటి బహుమతులు అందుకున్న విద్యార్థులు

అమీర్‌పేట్, ఫిబ్రవరి 2 : అమీర్‌పేట్, ఖైర తాబాద్ మండలాల పరిధిలోని గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్పోర్ట్స్ మీట్ 2024 శుక్రవారం ఘనంగా ముగిసింది. సనత్‌నగర్‌లోని జీహెచ్ఎంసీ మైదానంలో (పాత కార్మిక సంక్షేమ కేంద్రం) ఈ స్పోర్ట్స్ మీట్‌ను ఎమ్మెల్యే తలసాని శ్రీని వాస్‌యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారం భించారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో దాదాపు 60కి పైగా పాఠశాలల విద్యార్థులు ఖోఖో, క్రికెట్, టగ్ ఆఫ్ వార్, చెస్, రన్నింగ్, స్కిప్పింగ్ పోటీల్లో పాల్గొన్నారని గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం అధ్యక్షుడు అగస్టిన్, కార్యదర్శి సుధా కర్, కోశాధికారి ఖుత్బుద్దీన్ తెలిపారు. మూడు రోజుల పాటు కొనసాగిన ఈ స్పోర్ట్స్ మీట్ ముగింపు రోజు శుక్రవారం నాడు పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులకు బీఆర్ఎస్ సనత్‌నగర్ అధ్యక్షుడు కొలను బాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి బహుమతులను పంపిణీ చేశారని తెలిపారు

అక్రమ నిర్మాణాల కూల్చివేత

సనత్‌నగర్ జెక్‌కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అదనపు అంతస్తు లను జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ విభాగం స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు శుక్ర వారం కూల్చివేశారు. ఎస్ఆర్‌నగర్‌కు చెందిన రమణ టౌన్ ప్లానింగ్ విభాగం మంజూరు చేసిన రెండు అంతస్తులకు అద నంగా మరో రెండు అంతస్తుల నిర్మాణా లను చేపట్టారు. ఇందుకు సంబంధించి అధి కారులకు కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఫిర్యాదు చేయగా, ఇందుకు సంబంధించి జీహెచ్ఎంసీ సిబ్బంది శుక్రవారం కూల్చి వేతలు చేపట్టారు.

– అమీర్‌పేట్, ఫిబ్రవరి 2

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు

బొల్లారం, ఫిబ్రవరి 2: కంటోన్మెంట్ ఎని మిదో వార్డు బొల్లారం చింతల్ బజార్‌లో డ్రైనేజీ సమస్యతో బస్తీవాసులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. ఈ మేరకు స్థాని కులు కంటోన్మెంట్ బోర్డు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బస్తీవాసుల విజ్ఞప్తి మేరకు బోర్డు సిబ్బంది బస్తీలో నెలకొన్న సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు జి.వి. బాల్‌రాజు, మోహన్ తదిత రులు పాల్గొన్నారు.

గ్లోబల్ కల్చరల్ ఫెస్టివల్ షురూ..

అబిడ్స్, ఫిబ్రవరి 2: నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో కొనసాగుతున్న అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో గ్లోబల్ కల్చరల్ ఫెస్టివల్ కార్యక్రమాలను శుక్రవారం ప్రారం భించారు. ఫెస్టివల్ సలహాదారులు డాక్టర్ ప్రభాశంకర్, కన్వీనర్ ముఖ్తార్ హైదర్ నేతృ త్వంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వ హించారు. భరత నాట్య ప్రదర్శన కార్యక్ర మాలను విద్యార్థులు నిర్వహించి అందరి మన్ననలు అందుకున్నారు. ఈ సంద ర్భంగా ప్రతిభ కనబర్చిన వారికి బహుమ తులను ప్రదానం చేశారు. హిందుస్తానీ కవి సమ్మేళనం, ముషాయిరా కార్యక్రమాలతో పాటు నాల్గవ తేదీన బాలీవుడ్‌కు చెందిన జావేద్ అలి మ్యూజిక్ ఈవెంట్ కార్యక్ర మాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తు న్నామని వివరించారు.

'జాతీయ స్థాయిలో తక్షణమే కులగణన చేపట్టాలి'



ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ప్లకార్డులను ప్రదర్శిస్తున్న విద్యార్థి నాయకులు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింత గణేశ్

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 2: జాతీయ స్థాయిలో వెంటనే కులగణన చేప ట్టాలని ఉస్మానియా యూనివర్సిటీ, హైదరా బాద్ సెంట్రల్ యూనివర్సిటీ సంయుక్త విద్యార్థి సంఘాలు (ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐఓబీసీఎస్ఏ, అంసా, ఏఎస్ఏ, ఏఐఏ ఎస్ఏ) డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికా రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం జనగణనలో కులగణన నిర్వహించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవర ణలో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాలలోని న్యూ సెమినార్ హాల్‌లో విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల కుల గణన చేపట్టాలని నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతించారు. దీనిద్వారా అట్టడుగు వర్గాల సాధికారత కోసం సమర్థవంతమైన ప్రజా విధానాలు, సంక్షేమ పథకాలను రూపొం దించి, సంపూర్ణ సామాజిక న్యాయం సాధించే అవకాశం ఉంటుందని అభిప్రాయ పడ్డారు. అణగారిన వర్గాల అభ్యున్నత కోసం సంక్షేమ పథకాలు, ప్రభుత్వ విధానాలు రూపొందించడంలో కులగణనకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని వివరించారు. కేందవిద్యాసంస్థలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగా లలో ఓబీసీ రిజర్వేషన్లను పెంచాలని కోరారు. కులగణన ఫలితాల ఆధారంగా ఈ సర్దుబాట్లు చేయాల్సిన అవసరం ఉంద న్నారు. ఓబీసీ పరిశోధక విద్యార్థులకు అందించే ఫెలోషిప్‌ల సంఖ్యను పది వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింత గణేశ్, జాతీయ ఓబీసీ హక్కుల పరిర క్షణ వేదిక అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ, అఖిల భారత ఓబీసీ విద్యార్థుల సంఘం జాతీయ అధ్యక్షుడు జి. కిరణ్‌కుమార్, ఏఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి సత్య నెల్లి, అధ్యక్షుడు లెనిన్, ఏఐఎస్ఏ జాతీయ కార్యవర్గ సభ్యుడు దివ్యరాయ్, ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి రవినాయక్, అధ్యక్షుడు ఆంజనే యులు, ఎన్ఎస్‌యూఐ ఓయూ వర్కింగ్ ప్రెసిడెంట్ వికాస్‌యాదవ్, అంసా ఓయూ అధ్యక్షుడు నామ సైదులు, ఏఎస్ఏ ఓయూ అధ్యక్షుడు శశివర్ధన్ పాల్గొన్నారు.

భారతదేశ పాత్ర ఎంతో కీలకం: రామ్‌మాధవ్

కార్యక్రమంలో మాట్లాడుతున్న రామ్ మాధవ్

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 2: అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో భారత దేశ పాత్ర ఎంతో కీలకమని ఇండియా ఫౌండేషన్ అధ్యక్షుడు రామ్‌మాధవ్ పిలుపు నిచ్చారు. చరిత్ర, సంస్కృతి, నాగరికతల స్ఫూర్తితో ముందడుగు వేయాలని సూచిం చారు. అఖిల భారతీయ రాష్ట్రీయ సైనిక్ మహాసంఘ్ (ఏబీఆర్ఎస్ఎమ్), అసోసియే షన్ ఫర్ ప్రమోటింగ్ ఇండిక్ రీసెర్చ్ ఎడ్యు కేషన్ (ఏఎస్ఆర్ఈఐ) సంయుక్తంగా 'షే పింగ్ ది డెవలప్డ్ భారత్ ఇన్‌సైట్స్ ఫర్ 2047'అనే అంశంపై సమావేశాన్ని శుక్ర వారం నిర్వహించారు. తార్నాకలోని ఐఐసీ టీలోని వివేకానంద ఆడిటోరియంలో జరి గిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రామ్‌మాధవ్ హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వేదికపై భారత పునరుజ్జీవనాన్ని వేగంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏబీఆర్ఎస్ఎం అఖిల భారత సంయుక్త ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుంతా లక్ష్మణ్, సఫారి ఆర్గానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో డాక్టర్ పైడి ఎల్లారెడ్డి తది తరులు పాల్గొన్నారు.

రైళ్లలో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్టు..

నిందితుల వద్ద నుంచి 114 గ్రా. బంగారం, 10 గ్రా. వెండి ఆభరణాలు స్వాధీనం

సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న రైల్వే డీఎస్పీ ఎ. నర్సయ్య తదితరులు..

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 2: రైళ్లు, రైల్వే స్టేష న్లలో బంగారు ఆభరణాలను చోరీ చేస్తున్న భార్యాభర్తలను సికింద్రాబాద్ రైల్వే పోలీ సులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల వద్ద నుంచి 114 గ్రాముల బంగారు , 10 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ రైల్వే పోలీసు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావే శంలో కేసుకు సంబంధించిన వివరాలను రైల్వే డీఎస్పీ ఎ.నర్సయ్య వెల్లడించారు. సికిం ద్రాబాద్ రైల్‌నిలయం అంబేద్కర్‌నగర్ ప్రాంతానికి షేక్ రియాజ్ (22) కూలీ, మద్దం ప్రవంతి అలియాస్ నిఖిత, షేక్ సోని (20) దంపతులు. దొంగతనాలకు అలవాటు పడి రైళ్లు, రైల్వే స్టేషన్‌లలో మహిళా ప్రయాణికు లను టార్గెట్ చేస్తూ...దొంగతనాలకు పాల్పడు తున్నారు. కాగా శుక్రవారం రైల్వే ఎస్ఐ మజీద్ రైల్వే పోలీసు, ఆర్పీఎఫ్ పోలీసు సిబ్బంది తో కలిసి రైల్వే స్టేషన్‌లోని 1వ నంబర్ ప్లాట్ ఫారంపై తనిఖీలు చేస్తుండగా నిందితులిద్దరు అనుమానస్పదంగా కనిపిం చారు. వెంటనే వారిద్దరిని అదుపులోకి తీసు కొని విచారించగా చేసిన నేరాలను అంగీకరిం చారు. నిందితుల వద్ద నుంచి బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో సీఐ ఎల్లప్ప, ఎస్ఐ రమేశ్ తది తరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్లను తొలగించండి

అంబర్‌పేట, ఫిబ్రవరి 2: అలేఖ్య రాధాసదన్ అపార్ట్‌మెంట్ ముందు డ్రైనేజీ మ్యాన్‌హోల్ మధ్యలో నుంచి వాటర్ పైప్ లైన్ కనెక్షన్ ఉంది. దీన్ని గుర్తించిన అపార్ట్ మెంట్ వాసులు విషయాన్ని కార్పొరేటర్ బి. పద్మా వెంకటరెడ్డి దృష్టికి తీసుకురాగా, ఆమె శుక్రవారం అక్కడికి వచ్చారు. ఫ్లైఓవర్ సిబ్బం దిని పిలిచి తక్షణమే మ్యాన్‌హోల్ మధ్యలో ఉన్న వాటర్ పైప్‌లైన్‌ను తొలగించాలని సూచించారు. దీనికి స్పందించిన సూపర్‌వై జర్ ప్రసాద్ తొలగిస్తామని తెలిపారు.

జాబ్ కార్డులు ఇవ్వాలి

అంబర్‌పేట, ఫిబ్రవరి 2: అంబర్‌పేట నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి జాబ్ కార్డులు ఇవ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ అంబర్‌పేట నియోజకవర్గ కార్యదర్శి ఎం. సాయిబాబు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి జాబ్ కార్డులు ఇవ్వాలని, ఉపాధి హామీ పథకం కింద పనిదినాలను 200 రోజులకు పెంచాలని, రోజువారీ కూలీ రూ. 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎం. రాజు, ఎం. నర్సింగ్, ఎం. సాయిలు, ఎం. సాయిబాబు, ఎం. సాయిలు, ఎం. సాయిబాబు, ఎం. సాయిలు, ఎం. సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు చెల్లించాలి

అంబర్‌పేట, ఫిబ్రవరి 2 : నల్లకుంటలోని ఫీవర్ దవాఖానలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మూడు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని, వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రెండో రోజు దవా ఖాన ఆవరణలో సిబ్బంది ఆందోళకు దిగారు. ఉదయాన్నే సమ్మె చేపట్టారు. వెంటనే వేతనాలు చెల్లించకపోతే సమ్మెను ఇంకా ఉధృతం చేస్తా మని తెలిపారు. తెలంగాణ వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాలిగామ అశోక్, ఫీవర్ దవాఖాన యూనిట్ అధ్యక్షురా లు లావణ్య, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు జనార్దన్, నాగలక్ష్మి, చంద్రశేఖర్, శివ, కోశాధికారి శ్రీకాంత్, యూనియన్ నాయ కులు బాలరాజు, కవిత, సరిత, అనూష, మహే శ్వరి, సురేందర్, అనిల్, ప్రవీణ్, కృష్ణవేణి, నవాజ్, రేణుక తదితరులు పాల్గొన్నారు. అయితే దవాఖాన సూపరింటెండెంట్ డా. కె. శంకర్ చొరవ తీసుకొని సంబంధిత ఏజెన్సీ ప్రతినిధులను పిలిపించి వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని చెప్పారు. దీనికి స్పందించిన ఏజెన్సీ ప్రతినిధులు మూడు నెలల పెండింగ్ వేతనాల్లో ఒక నెల వేతనాన్ని వెంటనే చెల్లిస్తా మని తెలిపారు. మిగతా రెండు నెలల వేతనా లను త్వరలోనే విడుదల చేస్తామని చెప్పడంతో సమ్మెను విరమించారు.